# చిన్నకథ

మదుమూర్తి అప్పుడే ఓ అర్ధగంట ముందుగా లోజనంచేసి పడుకున్నాడు. పడుకున్నే తరువాత ఏలా నేపు ప్రయత్నించేసి ఒక పదినిమిషాలు నిద్రపోగానే మగతగా మెళుకువ వచ్చింది. కానీ నిద్రాదేవతతో యింకా బరువుగా కళ్ళు మూతలు పడుతున్నా ఏదో కూని రాగం వెవుల్లోకి దూరలానికి ప్రయత్నిస్తోంది.

మూర్తి అన్నమైన నిద్ర మత్తులో అటూ ఇటూ కాస్త సేపు మెదిలాడు. నిద్రకోసం ప్రయత్నిస్తోన్న అతని మనస్సు చాలా చికాకు పడింది. గబుక్కున కోపం కూడా వచ్చింది.

"పద్మా! ఏమిటీ గోల? కాస్త నిద్రపైనా పోనిస్తావా లేదా? ఇంతకన్న మరేమి పనిలో పడటంలా?" అన్నాడు మూర్తి.

రేడియోకెదురుగా కుర్చీలో కూచుని పాటమీద ధ్యానతో కూచున్న పద్మ ఆదిరి పడింది. అన్నగారి కేక వినంగానే చప్పున 'స్విచ్' ఆపు చేసింది. ఒక నిమిషం రేడియోవైపు ఆశగా చూచి మెల్లగా వెనక్కు తిరిగి అన్నగారి వైపు చూచింది. పశుమూర్తి వెళ్లిల్లి కేక వేసింతరువాత 'స్విచ్' ఆపు చేసిందా లేదా అన్నట్టుగా మెడ పైకెత్తి పద్మకేసి చూసి తల దిరచేసుకున్నాడు. నిద్ర పరిపరయంతో ఎర్రగా చింత నిప్పుల్లా వున్న మూర్తి కళ్ళు చూచి పద్మ భయపడి పోయింది.

మూర్తి తిరిగి పక్క మీదికి వొత్తిగిలాడు. కుర్చీలోంచి పైకి లేచి అడుగులో అడుగు వేసుకుంటూ మెల్లగా వంటింటి వైపుకునడిచింది.

ఆ రాత్రి వంటింట్లోకి వెళ్ళే గడువక్కనే నించిపెట్టిన అద్దాల బీరువా వొకటుంది. గోడ మీద మూర్తి ఏదో పనిమీద వత్రికి పద్మ వెనుకకు వచ్చాడు. అది బీరువా మీద దాన్ని చూచేవుటికి పద్మకు ఎక్కడ్లేని ఇచ్చింది. బిరబిరా దాని దగ్గరకు వెళ్ళి తాళాన్ని బీరువా కేసి లాగి ఒక దెబ్బ వేసింది. బీరువా అద్దాలు పొడిగింది కావటానా దిగుతూ పోయి తగలంగానే పెద్దగా శబ్దం చేసింది.

వంటింట్లో పొయ్యిదగ్గర కూచుని ఏదో పని చేసుకొంటున్న జానకమ్మ బీరువా గోల వినంగానే లేచి గదిబైటకొచ్చింది. ఇందాక మూర్తి వెళ్లిల్లి మందిరింపు చేస్తూ వేసిన కేకకు ఏమి జానకమ్మ తనతో తాను నవ్వుకుంది. కానీ ఆ కేకవున్న మెమెంటనే ఈ బీరువా శబ్దం వినవచ్చేటుటికి, పద్మ ఏదో ప్రళయం లేవ దినుకొస్తుందేమోనని గబగబా బైటకొచ్చింది.

పొయ్యిలో అడుగు పెట్టి పెట్టటంలోనే పద్మ జానకమ్మను దూసుకుని పోయింది. జానకమ్మ అలాగే నుంచుని పద్మ వైపు చూస్తూ వుండిపోయింది.

పద్మ ఒదినెగారిని తోసుకుని వెళ్ళిం తరువాత క్షణాలపోయినంటంలోనే పత్రికసామాను గడిపక్కనే వున్న కుర్చీకే కూలబడింది. ఛైనుక్కు తిరిగి కూచుని చెక్కమీద బోర్లా పడుకుంది. జానకమ్మ పడుతున్న ఆవేదనంతా చూచి ఒక్క క్షణం కట్టిపోతోంది. పద్మ మీద పెంచుడు త్రుల్యం ప్రాదయంలో మెరవనాసే, దయతో అవిడ ముఖం విప్పారింది. తక్షణం బయలుదేరి పద్మ దగ్గరకి వెళ్ళింది.

"ఏమి టీ కోపమంతా పద్మా?" అన్నది జానకమ్మ కుర్చీకి పక్కనే నుంచుని నవ్వుతూ.

"చూడు ఒదినా అన్నయ్య ఎలా మండి పోతున్నాడో! కాస్సేపు పాటలు వినడానికికూడా అంత క్రోధమైతే ఎట్లా?... రోజంతా ఏముందీ? ఇప్పుడే నా కాస్త పాటలోచ్చేది?" అన్నది పద్మ అత్యంత కోపంగా. తొర్లాసే పడుకుని మెడ తిప్పి ఒదినెగారి వంక చూస్తూ అన్నది. జానకమ్మ నవ్వుతూ వుండటం చూచి వెంటనే తల యథావకారంగా తిప్పేసుకుంది. ఒదినెగారి నిర్లక్ష్యపు వ్యంగ్య పూరిత నవ్వులాట ఆమె శరీరమంతా తేళ్ళతో కుట్టినిచింది.

పద్మ పడుతున్న ముద్దపు ఆవేదన చూచే టప్పటికి జానకమ్మకు నవ్వు మరీ ఎక్కువైంది. అందువల్ల యీపారి జానకమ్మ బైటకు బాగా మినపడేలాగునే వచ్చేసింది. ఒదినె నవ్వుతున్నంత సేపూ తలుచందుకు పడుతున్న పద్మ ఏదో అస్పష్ట పదాల్లో వొంటిమీద పోయింది.

"ఓస్! అంతేగా; నేను పర్మిషను తీసుకొస్తాను లేవి రేడియో పెట్టుకుందువుగాని?" అంటూ జానకమ్మ తన కుడి చేతిని పద్మ ఏపు మీదగా చేసి నిమురబోయింది.

అసలే పరాభవంతో కాగిపోతున్న పద్మకు ఒదినెగారు చేస్తున్న ఈ అవహేళన మరింత బాధ కలిగించింది. జానకమ్మ మరింత దగ్గరగా నుంచోబుస్తు గాలి తగలంగానే కింద పడుకున్న పద్మ మీద ఓ పెద్ద కొండపడి నలిగి పోతున్నట్టుగా వుంది.

"మాకేం అక్కర్లేదులే పో! ఇంత సేపూ ఇంట్లోనే వుండి తనిపించిన మాటలు చాలక..." అంటూ పటుక్కునలిచిన నేయిఅందుకుని విదిలించి వేసింది పద్మ. ఆ విదిలింపుతో జానకమ్మ చేతి గాజు కూడా ఒకటి మగిలి పోయింది.

పద్మ విదిలించిన విదిలింపుతో జానకమ్మ మళ్ళీ నవ్వబోయి తమ్ముతాను వెంటనే సంబాలించుకుంది. ఈ సమయంలో తాను ఎంతమాత్రం నవ్వ కూడదు. కనీసం నవ్వబోయిన ముఖం కూడా ఉండకూడదు. కారణం పద్మ మనస్తత్వం జానకమ్మకు బాగా తెలుసు. ఎప్పుడైనా పద్మ అలగటానికి ఉపక్రమించిన వెంటనే ఎవరూ ఏమీ బతిమిలాటలు ప్రారంభించకూడదు. అట్లా ఏవైనా ప్రారంభిస్తేఅమ్మాయిగారికి ఇంక ఎక్కువైపోవరకే వెళ్ళి, కొరెక్కి కూచుంటుంది. అందువల్ల సుతరామూ పద్మ జోలి కెళ్ళకుండా బిగదీసుకొని వుండకూడదు. ఆలిగి తరువాత ఐదు నిమిషాలు దాటినాక మెల్లగా వెళ్ళి మనమే మాట్లాడించుకోవాలి! దగ్గరగా తీసుకొని ఆమెకు ప్రియమైన వస్తువును గురించి చాలా గొప్పగా చెప్పడమో, పద్మకు లేకపోతే అప్పటికప్పుడు కొనిపెడతానని పోయి ఇవ్వడమో జరగాలి. అవేమీ లేకుండా దూరంగానే వుంటే, అలక ముదిరి నాలుగైదు రోజుల వరకు అన్నం నీళ్ళు కూడా లేకుండా వేసిన పక్క మరీ తియ్యకుండా పడుకుంటుంది.

అందుకని జానకమ్మ వెంటనే కృష్ణతిమ్మ కోసం చెప్పుకుంది. పద్మ చేస్తున్న ఆలోచిత్రపు పనులకు తను ఎంతగానో కష్టపడి పోతున్నట్టుగా నటించా అనుకుంది. వెంటనే అన్నది —

"లేక పోయినా నీకు మరీ ఎక్కువై పోతుందిలే పద్మా! నీకు పనిపాటేమీ లేకపోతేమాత్రం ఎదుటి వాళ్ళ ఇబ్బందులైనా చూడాలా?..."

ఇందాక జానకమ్మ పరిపోనంగా మాట్లాడినందుకే పద్మకు కోపం మరీ ఎక్కువైంది. ఆ కోపం, పరిపూర్ణంగా నిప్పులోయంతోనూ, కార్యశూన్యతతోనూ, సడవాల్సి వచ్చేటుటికి, ముదిరి ఏడుపుగా మారింది.

తనకేమీ పనిపాటలు రావని ఒదిన అన్న మాట నిజమే! పూరికే అనటముకూడు చాలాదిప్పి పోటుగా కూడా వుంది. ఇది తన కో విధంగా అవమానకరం కూడా. ఆడపిల్లయి పుట్టి పొయ్యి కింద కట్టెలు పచ్చిలో ఎండుపో కూడా ఇంతవరకు గుర్తించ లేకుండా వుండంటే సిగ్గుచేటు. తన్ను ఏ పని చేయనీకుండా చేస్తున్న ఒదినె కూడ ఇందుకుకారణమే!

"అవును! ఇదంతా నా కర్మం. మా అమ్మ నాకు ఏపనీ నేర్పకుండా వెళ్ళినందుకు అనుకోవాలి. అందుకనే జన్మంతా ఇట్లా మాట లనిపించుకొంటూ తిట్లే దీవెన్లుగా పొందాలా" అన్నది పద్మ.

"అమ్మాయిగారికి మాటలన్నా రాక ముందే అమ్మగారు వెళ్ళిపోయారు. పాపం! అమ్మాయి కింకా అసలు సంగతి తెలియనట్టే వుంది" అన్నది జానకమ్మ.

పద్మ యీమాటకు జవాబుగా ఏమీ మాట్లాడలేదు. జానకమ్మ అలాగే నుంచుని ఒక్క నిమిషం సమాధానం కోసం ఎదురుచూచింది. కానీ ఎంతకూ పద్మ నోటినుండి మాటేమీ రాకపోవడం వల్ల కొంచెం ఆశ్చర్య పోయింది. పద్మ ఎప్పుడూ ఆ మాటవడే మనిషి కాదు. తెలిసిందో తెలియదో అంతా కలిపి ఉడాయించి కొడుతుంది. కిందపడ్డా పైచేయి తనదే ననే రకం.

జానకమ్మ ముందుకు వంగి పద్మ ముఖం పైకెత్తి చూచింది. పద్మ కళ్ళంట నీళ్ళు అప్పటికే చాలావరకు స్రవహించాయి. అనవసరమైన కిందపడ్డా పైచేయి తనదే ననే రకం.

పరిపోనంతో పద్మ నిట్లా జోళ పెట్టినందుకు జానకమ్మ తనలో తాను నొచ్చుకుంది.

పమిటపెట్టి పద్మ కళ్ళు రెండూ తుడిచింది



మలయాళంలోని ఇండియన్ కమీషనర్ శ్రీ ఆగ్. కె. టాండన్ మలయా కొత్త ప్రధాని టెంగ్కూ అబ్దుల్ రహమాన్‌తో సంభాషించినప్పటి ఫొటో. అసిస్టెంట్ కమీషనర్ శ్రీ మాధవన్ నాయర్ కూడా ఫొటోలో వున్నారు

# పదినగరి పౌదార్యం ★

జానకమ్మ. మెల్లగా వేయి పట్టుకుని లేవదీసి కూచోబెట్టింది. పద్మ కుర్చీలో కూచుని ఒదినె వంకకు ఒక్క క్షణం చూచి వెంటనే తల దించుకుంది.

జానకమ్మ, పద్మా వచ్చి ముందు హాల్లో వేసున్న ఈజీచేర్లలో వెరోదాంలో కూచున్నారు. పద్మ మాత్రం అలాగే తలవంచుకు కూచుంది. జానకమ్మ కూచున్న కొంచెం సేపులోనూ చాలా సార్లు పద్మకేసి చూచింది. కానీ పద్మ తల ఎత్తనే లేదు.

జానకమ్మ మెల్లగా లేచి వెళ్ళి మూర్తి ఆఫీసు కాగితా బుండీ డ్రాయరు సొరుగు బైటకు లాగి అందులోంచి ఒక ఆప్పాన పత్రికా తీసుకుంది. మళ్ళీ సొరుగు లోపలికి నెట్టి తిరుగావచ్చి తన స్థానంలో కూచుంది. కూచుంటూనే పత్రిక తీసి పద్మ చేతి కిచ్చింది:—

కలెక్టరు గారు బదిలీ అపోతుంటే ఆఫీసు వాళ్ళూ తదితర ఉద్యోగులూ ఆ పేర సాయంత్రం పిలోక్లు సభ జరుపుతున్నారు. అందులో బందరునుండి పిలిపించిన ఒక పెద్ద సంగీత విద్వాంసురాలు ఒకామె పాటకచేరి జరుపుతుంది. ఆమె చాలా పుత్తను పాటకత్తెని వొచ్చిన బహుమానాలు, పొగడ్తలూ చాలా వున్నాయట!

ఆప్పానపత్రిక చూచేవుటికి పద్మకు చాలా సంతోషం కలిగింది. సాయంత్రం ఆరింటికి పాట కచేరి మొదలని పత్రికలో వేసుంది. ఎంత లేదన్నా ఆ విద్వాంసురాలు ముగించేవుటికి ఏడూ, ఏడున్నర ఆవుతుంది. అన్నయ్య కూడా అక్కడేవున్నాడు పనితొందరలో పాడాలుడిగా వుంటాడు కాబట్టి తనను గమనించలేదు. రాజా ఆ ఆఫీసువాడే! ఏలాగూ అక్కడే వుంటాడు. తప్పకుండా మాట్లాడుకోవాలికి వీలుంటుంది.

భావిని గురించిన యిలాంటి కమ్మని ఆలోచన్లు పద్మ శరీరంలో ఒక్క క్షణంలోనే అమృతం కురిపించాయి. వెంటనే ఆమెకు ఎక్కడ్లేని వుత్సాహం వచ్చింది. ముఖం వికసించింది. కాని ఇంత ఆనందానికి మరుసటా ఏదో గుడ్డి వెలుగు చీకటి. సంగీతకచేరికి ఒదినెకూడా ప్రయాణమైతే! అప్పుడెట్లా చెయ్యటం?

"ఈ పత్రిక తెవరిచ్చారు ఒదినా? నాకు చూపించనే లేదేం?" అడిగింది పద్మ. తలెత్తి ఒదినెగారి ముఖంలోకి చూస్తూ.

పద్మ ముఖంలోకి క్రమేణా ఒస్తున్న ఆనందపు రేఖలు చూచి జానకమ్మ స్థిమితపడ్డది. రాజాతో మాట్లాడబోనికని పద్మ చూపిస్తున్న వెర్రి ఆత్రత జానకమ్మ హృదయంలో ప్రేమ నింపింది.

"అన్నయ్య తీసుకొచ్చారు ఉదయం. నీవప్పుడు సంగీతమాస్టారుదగ్గర కూచోనున్నావు" అన్నది జానకమ్మ.

పద్మ పత్రికకేసి ధ్యానంగా చూస్తూనే మెల్లగా జ్ఞాపకానికి తెచ్చుకుంటోంది. ఉదయం తను సంగీతమాస్టారు దగ్గరకూచోనున్నప్పుడు అన్నయ్య బైట ఎక్కడ్నించో ఇంట్లోకొచ్చాడు. వచ్చింతరువాత ఒదినెగారికీ అన్నయ్యకూ ఏదో వాగ్వివాదం జరగటం తమ బాగానే విన్నది. ఒదినె నవ్వుతూ అన్నయ్య మాటకు జవాబు చెప్పటం, ఆతరువాత అన్నయ్యా పెద్దగా నవ్వుతూ వుండటం కూడా తను విన్నది. అప్పుడే లోపలి కెళ్ళి సంగతేమిటో తెలుసుకోవా అనుకుంది పద్మ. కానీ కిందటిరోజు సంగీతపాఠం ఆవేశ ఒప్పచెబుతూవుంది కాబట్టి, తరువాత వెళ్ళి అడగవచ్చులే అనుకుంది. కానీ తీరా సూష్టారు వెళ్ళిపోయిం తరువాత ఆ సంగతేమీ జ్ఞాపకంలేక మరిచిపోయి పూరుకుంది.

రెండు నిమిషాలు ఆలోచించి పద్మ తెలివిగా ఇలా అన్నది,

"కాస్త అక్కడ అవసరమైనా పాన నిద్ర పోయా? మరి మనమెట్లా వెళదాం?"

"నేను రానమ్మా! నీవు ఒక్కదానివే వెళ్ళిరా; అన్నయ్య కూడా అక్కడే వుంటారుగా, ఇద్దరూ కలసి రావచ్చు."

పద్మ మరేమీ మాట్లాడకుండా వూరుకుంది. ఒదినె చాలా మంచిది. కోప మొచ్చినప్పుడు ఎన్ని మాటలన్నా తనమీద చాలా ప్రేమే! ఇంత దయతో ఉదారంతో నిండుకోనున్న ఒదినెను అహంకారం కావిలించుకొని తన కాలువ్యం కడిగేసుకోవా అనుకుంది. ఇద్దరూ అలాగే కొంచెంసేపు మౌనంగా వుండిపోయారు.

"లేచివెళ్ళి కాస్సేపు పడుకో. సాయంత్రం అవుతుంది. స్నానంచేసి పెందరాళే వెలుదువుగాని..." నవ్వుతూ అన్నది జానకమ్మ.

పద్మ తలెత్తి ఒదినవంక చిరునవ్వుముఖంతో లజ్జగాచూసి వెళ్ళిపోయింది.

పద్మ లేచి సంతోషంగా వెళుతూవుండటం చూస్తూ జానకమ్మ అలాగే కుర్చీలో కూలబడి పోయింది. జానకమ్మ హృదయం అనురాగంతో నిండుకోనుంది. ఆమె వెనకాలకు మెడ వోరగిలి చేసి కళ్ళు రెండూ మూసుకుంది. పది హేనేళ్ళ నాటి చరిత్ర అంతా ఆమె మనస్సులో ఒక్కసారిగా తెర ఎత్తబడింది.

* * *

జానకమ్మ కాపురానికొచ్చిన ఏడాదికల్లా యశోదమ్మ స్వర్గస్థురాలైంది. ప్రవంబవుమంచివెడుగు లేమి తెలియని ఆ దశలో జానకమ్మ కుటుంబ భారమంతా మోయవలసి వచ్చింది. యశోదమ్మ చివరి రోజున కొడల్ని దగ్గరకు పిలిచింది. కొడుకు మధుమూర్తి దగ్గర్లోనే కుర్చీలో కూచున్నాడు. యశోదమ్మ జానకమ్మను తన పక్కలో కూచోబెట్టుకుంది. తల్లి చావు బతుకులమధ్య వున్నా ఈ చింత లేకుండా పోయిగా బైటికొచ్చాడో ఆడుకుంటున్న పద్మను పిలిచింది యశోదమ్మ. అప్పటికింకా పద్మకు నాలుగో ఏడుకూడా రాలేదు. తల్లి పిలిపించగానే పద్మ ఆడుకొనేదల్లా పరుగెత్తుకుంటూ ఇంటో కొచ్చింది. ఒచ్చీరావటంతోనే తల్లిపక్కలో వున్న బత్తాయిపండు తింటూ కూచుంది. యశోదమ్మ ఒక్కక్షణం పద్మకేసి చూసి వెంటనే తల తిప్పుకుంది. జానకమ్మ అత్తగారి కనుకొంకులలోనుండి కారుతున్న నీళ్ళను తన వమిటపెట్టి తుడిచింది. యశోదమ్మ ఒణుకుతూవున్న తన చేతులతో జానకమ్మ కుడిచేయి పుచ్చుకొని ఒక్కసారి ముద్దిడుకుంది. జానకమ్మ ఆ సమయంలో ఎంతో ప్రయత్నంవిూద తన దుఃఖాన్ని ఆపుకుంది.

ఇలాగ రెండు నిమిషాలు గడిచాయి.

యశోదమ్మ పద్మను జానకమ్మ చేతుల్లో పెట్టింది. ఆఖరిసారిగా కళ్ళనూ పేదానికిముందు కోడలితో ఇలా చెప్పింది.

"పద్మ పసిది. దాన్ని పెంచి పెద్దదాన్నిచేసే భారం నీమీదవుంది. దానికి తల్లివైనా దానినైనా నీవే. నీబిడ్డగా చూచుకుంటానని నాచేతిలో చెయ్యి వేయి" అనగానే జానకమ్మ కంపించిపోయింది. తనకూ పెద్ద వయసేమీలేదు. కాపురం ఈదగలిగే బలంలేదు. ఉన్న పెద్దదిక్కైన అత్తకూడా ఈనాటితో వెళ్లుకుంటుంది. తనూ దారంతెగిన పటమే అవుతుంది. పైగా పద్మభారం ఒకటి! మరేమీ మాట్లాడకుండా జానకమ్మ పద్మను ఒళ్ళోకి తీసుకుంది. అత్తతో మా చిచ్చింది—

"నీ కా భయమేమీ అక్కర్లేదు అత్తమ్మా! పద్మ పెంపకం భారం నా మీద వేసుకుంటాను. నా గొంతులో వూపిరుండగా పద్మకు ఏలాంటి కష్టమూ రాదు."

యశోదమ్మ ఒక్కసారి జానకమ్మను, పక్కనే వున్న మధుమూర్తినీ చూచింది. మధుమూర్తి తల్లిముఖంలోకి చూడలేక నెమ్మదిగా తల వంచుకున్నాడు. మరుక్షణంలో యశోదమ్మ కళ్ళు మూసింది. శాశ్వతంగా ఈలోకాన్ని విడిచి పోయింది.

జానకమ్మ పద్మను పెంచింది. పెద్దదాన్ని చేసింది. ఎనిమిదో తరగతివరకూ చదువు చెప్పించింది. సంగీతంలోపద్మకు వున్న అభిరుచి చూచి ఇంట్లోనే పుంచేసి సంగీత మాస్టారుతో పాఠాలు నేర్పిస్తుంది. పద్మ ఏదైనా కొత్తవస్తువు కోరితే గంటలమీద అది తెప్పించి యిస్తుంది. తనకు లేకపోయినా తన ఒంటిమీద పొమ్ములన్నీ పద్మకు పెట్టి తాను చూస్తూ మురిసిపోతూవుంటుంది. పద్మను చూస్తూన్నక్షణమూ ఆమెకు యశోదమ్మ మాటలు వినబడుతూనే వుంటాయి.

* * *

జానకమ్మ కుర్చీలో అలాగే ఎంతసేపు పడుకుందో ఆమెకే తెలియదు. వంటింటో ఉట్టిమీద పాలగిన్నె పిల్లి దొర్లించిన చప్పుడు కాగానే జానకమ్మ పులిక్కిపడి లేచి మెల్లగా ఆ వైపుకు నడిచింది. అప్పుడు గోడ గడియారం సరిగ్గా మూడుకొట్టి ఆగింది.

## 2

కలెక్టరుగారి ఆఫీసు ఆవరణలో సంగీతకచేరి జరిగిం తరువాత మరునాటి సాయంత్రం ఆరు గంటలప్పుడు పద్మ దొడ్లోభాగి దగ్గర మల్లెపూలు కోస్తూంది. పక్కనే అయిదేళ్ళ మేనకోడలు అమ్మడు కూడా వుంది. పద్మ ప్రయాసమీద ఎత్తుగావున్న తీగెల్ని అందుకుని పూలుకోస్తుంటే అమ్మడు వెండివళ్ళం పట్టుకుని పూలు అందుకుంటోంది.

ఆవతలపక్కన వుండే యింటికీ ఈ యింటికీ దొడ్డిభాగంలో వున్న ఈ బావి వుమ్మడిసొత్తు. ఆవతల గదిలో వున్నవాళ్ళూ, ఈ యింట్లోవాళ్ళూ ఇద్దరు ఆబావినే వాడుకోవాలి. అందుకని ఆ బావిని రెండిళ్ళకు మధ్యలో వుండే అడ్డుగోడలో సగానికి ఆ మర్రారు. ఆ ఇంటివాళ్ళు అవతలి సగంభాగం ఈ వైపువాళ్ళు ఇవతలి సగంభాగం వాడుకుంటూ వుంటారు.

ఆవతలి గదిలో వున్న రాజా దొడ్లోనడక కుర్చీ వేసుకుని ఏదో పుస్తకం తిరగవేస్తూపడుకున్నాడు. పుస్తకం తిరగవేస్తూవున్నాడేకాని ధ్యానంతో పూలు కోస్తున్నవాళ్ళనిగాదేవుంటాన పేజీలు తల్లకిందుగా పెట్టి తిప్పుతున్నాడు.

వడకకుర్చీలో కాళ్ళు పారజాచుకు పడుకున్న రాజా ఇవతలివాళ్ళకు బాగా అగుపిస్తాడు.

పద్మ ఎగిరెగిరి అందుకుంటూ తీగెలు ఒంచి మల్లెపూలు కోస్తూంది. చాలావరకు అందినవన్నీ కోసిం తరువాత ఇంకా కొన్ని పూలు మిగిలిపోయే వున్నాయి. రెండు మూడు తీగెలు బాగా పూలు నువి. అవతలివైపు ఇంటిభాగం లోకి గోడమీదుగా వాలున్నాయి.

కిందనే నుంచుని పూలకోసం పైకి చూస్తున్న అమ్మడికి ఏరాకు వేసింది. రెండుసార్లు వళ్ళంలో పూలూ వందిరివిూదపూలు చూసి బాధపడ్డది. అత్త చాలా పాట్టిదాయెను! ఎంత అందుకో బోయినా అవి అందితేగా? రోజూ మరింతబువ్వ తింటే బాగా పెరగవచ్చుగదా!

అమ్మడు పూలు మరిన్నిలేవని ఆటూ యిటూ కోపంగా చూసింది. పుత్రరతిక్కుకు చూడంగానే అవతలి భాగంలో పడకకుర్చీలో కూచున్న రాజా కనిపించాడు. అమ్మడికి రాజా కనిపించగానే ఎక్కడ్లేని ఉత్సాహం ఒచ్చింది. ఇంకా ఇంతగా కష్టపడట మెందుకు? ఆ పెద్దాయన్ను పిలిస్తే ఒచ్చి పూలు కోసివ్వడూ? ఆ మాత్రం తెలుసుకోలేకపోయింది 'అత్త! అసలు అత్త పుత్త తెలివితక్కువది. ఏమీ తెలియదు. తనకన్న అత్త చాలా చదువుకుంటే! ఏమేమో మహా పెద్ద బొమ్మల పుస్తకాలన్నీ కొంటుంటే!...పనుపనికేవేనే! ఈ పాటికాస్తా ఆలోచించకూడదూ? తను నయం! 'అ' 'ఆ', లే యింకా రాకపోయినా ఇంత తెలివంటా ఒక్కసారి నంపాయించేసింది!

ఒకసారి రాజా వంకా, ఒకసారి తీగె లందుకోబోతున్న పద్మవంకా చూచింది అమ్మడు. రాజాను చూస్తూ పూలు తలచుకునేకొద్దీ అమ్మడికి పోరాగాడం మరీ ఎక్కువైంది. ఛీ... ఛీ... అత్త పుత్త దద్దమ్మ! ఏం తెలియదు? ఆయన్ను పిలవ కూడదూ?...

"అబ్బ! బలేగా కోస్తూంది మా అత్త! పూలన్నీ పైనే పెట్టే..." ఏకసెక్కంగా కనురెప్పలు ఎగరేస్తూ అన్నది అమ్మడు.

పద్మ పూలు కోస్తూనే, "వెధవముండ! నీ దిష్టి తగిలి చీడేళ; ఒక్కపూవు కూడా సరిగా అందడంలేదు." అన్నది పద్మ.

అమ్మడు పకపకానవ్వింది. ఈపిరి తిరక్కుండా నవ్వినట్టుగా ఆయాసంతో బాధపడుతూ,

"అందలా...? నాకు తెలుసులే! అయినీకు అందవు."

"అందవూ? పిచ్చిముండా ఈ సారి కోస్తాను చూడు" అంటూనే పద్మ ఇంకా కొంచెం ఎత్తుగా వున్న తీగెను అందుకో బోయింది. మునేళ్ళ మీద పైకి లేచి అందుకోవటంలో, అల్లిక కోసం పెట్టిన క్షార జారి కిందపడింది. క్షార జారటంలోనే పద్మ పట్టుకున్న తీగె కూడా వేలిలోంచి జారిపోయింది. పద్మ పైకి లేచి నిలబడింది కాబట్టి పక్కకు తూలి గోడ మీద కొరిగింది.

ఈ వింత చూడంగానే అమ్మడు ఇంకా నవ్వసాగింది.

"భలే! భలే! భలేగా కోసావు అత్తా!" అన్నది అమ్మడు మళ్ళీ.

పద్మ ఈ సారి ఏమీ మేన కోడలితో మాట్లాడ తలచుకోలేదు. ఇప్పటికే అమ్మడు చేస్తున్న హీళనంతా రాజా వింటూనే వుంటాడు. ఇంకా దీంతో ఊటలు పెంచుకుంటూ కూచుంటే ఇంకా దీనికి ఎక్కువవుతుంది. అందుకని పద్మ వలక్కుండా పూలు కోసే ప్రయత్నంలోనే వుంది.

అమ్మడు అత్తవంకా పూలవంకా—చూచింది కాస్సేపు. ఇంక ఎంతసేపు ఇట్లాపూరుకున్నా అత్త ఈ జన్మలో పూలుకోయలేదు. కాస్సేపు అటూ ఇటూ కోసినట్టుగాచేసి చివరికి, ఇవి చాల్లే పొమ్మంటుంది! ఊపా ... అట్లా వీలు కాదు. తన తెలివి ఇంక చెప్పెయ్యాలి. తను ఇట్లా ఎంతసేపు మెదలకుండా వున్న అత్త రహస్యం తనకై తాను తెలుసుకోలేదు.

"అత్తా! మన మీ పూలు కోయలేంలే ఇంక; మన కందవు..."అన్నది అమ్మడు ఊర్వ్యగా పైకి చూస్తూ.

పద్మ కోయటం చాలించి మేనకోడలు ఏదో ఉపాయం చెప్పబోతున్నదని తల తిప్పి అమ్మడు వంక ఏం చేద్దాం? అన్నట్టుగా చూచింది.

"ఆ ఇంట్లో పెద్దాయన్ను పిలిస్తే పోలే! బాగా వచ్చి మనకు పూలన్నీ కోసిస్తాడే? నీవు నేను మరిన్ని పూలు పెట్టుకోవచ్చు..." అమ్మడు మూతంతా ముడుచుకొని బాధగా అన్నది.

పద్మ నవ్వింది. "ఆయన మన కెందుకు కోసిస్తాడు?" అన్నది పద్మ మేనకోడలి ముఖంలోకి సాదరంగా చూస్తూ.

"ఏం? కాస్త పూలు కోసిస్తేనే అరిగి పోతారా ఎట్లా? మనింట్లో అమ్మ అనిక్కఅవుచ్చులుచేస్తుందిగా. ఒకటి దొంగతనంగా తెచ్చిస్తే పోలా?"

అమ్మడు మాటకు ఏం జవాబు చెప్పాలో తెలియక పద్మ నవ్వుతూ వుండి పోయింది. మేనకోడలు తెలివి తెలియక అమాయకంగా అంటున్న మాటలకు పద్మ తనలో తాను వుప్పొంగి పోయింది. ఏమీ మాట్లాడకుండా అలాగే అమ్మడి ముఖంలోకి చూస్తూ ంది పద్మ.

ఈరోగా రాజా మెల్లగా బావి దగ్గరి కొచ్చి నుంచున్నాడు. పద్మ మేనకోడలి మీది నుంచి దృష్టి మరిల్చి రాజాంక ఒక్కసారి జాలిగా చూచింది. వెంటనే ఆమె నేరో సిగ్గూ భయమూ కూడుకుని అమ్మడి మాటలకు ఒకదానికి బదులు వలక్క పోవడం గమనిస్తూనే వుంది. పొయ్యి దగ్గర కూచుని మంట పెడుతూ పద్మను తలచుకొని ఒకటే రెండు పర్యాయాలు తనలో తానే నవ్వుకుంది. ఎదానికి రాజా మీద ఎంత ఘనంగా మనస్సులో పద్మకు, జానకమ్మకు బాగా తెలుసు. అప్పుడప్పుడు చాటుమాటుగా తొడ్లో బావి దగ్గర నుంచుని రాజావైపు చూచి నవ్వుతూ ఘంటం జానకమ్మ స్వయంగానే తను చూచింది. కాని ఆ చూచినప్పుడుగాని, తనలో తను అడిగి సంగతేమిటో తెలుసుకోవాలని తోచినప్పుడు జానకమ్మ పద్మను ఇందు గురించి ఏమీ ప్రశ్నించ లేదు. రాజా కూడా మంచి వాడే! చిన్న వయస్సులోనే వున్నాడు. పద్మకు తుదు బాగా సరిపోతుంది. పక్కదనానికి సొగసుకు ఏమీ లోటు లేదు. సవినంగా కాలేజీ కుర్రాళ్ళు డ్రస్సులన్నీ వేస్తాడు. చిన్నగా మృదువుగా మనుపు వచ్చిని రంగులో నవ్వుతాడు. రెండు మూడు పర్యాయాలు ఏదో ఆపీసు పని మీద కాగితాలు పట్టుకుని మూర్తి దగ్గరకి కూడా వచ్చాడు. అప్పుడు చూచిన్నప్పి జానకమ్మ. రాజాలో వున్న నమత మర్యాదలు చాలా గొప్పగా వుంటవి. రాజాను గురించిన ఇలాంటి ఆలోచనలతోనే జానకమ్మ పద్మను కేక వేసింది.

వంటింట్లో నుంచివచ్చిన ఒదినెగారి పిలుపుకు ముందు హాల్లో కూచున్న పద్మ వులిక్కిపడింది. అమ్మడిముఖంలోకిచూస్తూ ఎక్కడో ఆలోచిస్తున్న పద్మ ఒదినెగారు తన్ను పిలుస్తుందనికూడా మనస్సులో వుంచుకోలేదు.

భావిమీద కూచున్నదల్లా తటుక్కున పైకిలేచి నుంచుంది పద్మ. భయంతో దడదడ కొట్టుకొంటున్న గుండెల్ను ఎంతో ప్రయత్నంమీద నంబాలించుకోబోయింది. కాని తను అశక్తురాలై పనకమైపోయింది. ఒదినె ఎందుకో తన్ను పిలిచింది. పూరికే పిలవడమైతే పరవాలేదు. ఇంకా ఏదైనా పని కూడా చెప్పిందేమో? తనకు సరిగా పనకడలేదు. ఇప్పుడు సరాసరి వంటింట్లోకి పిలుచు ఎందుకు పిలిచాని అడిగితే మండిపోదూ? అసలే తన గుట్టంతా ఇంతకుముందుగానేతెలిసిపోయింది. తను ఇక ఇన్నాళ్ళు మాదిరి గౌరవంగా సాగించుకోటానికి వీల్లేదు. పురిటానికి గొంతెత్తబోతూ పారీసులమధ్య నక్కుతున్న తీరులో పద్మ ఆడుగులో ఆడుగేసుకుంటూ వంటింటి వాకిటిదాకా వెళ్ళింది. గడపదాటి లోపలికిరాగానే జానకమ్మ పొయ్యి ఓమూరు వూది, వూదురుగొట్టం ఆవలకు నెట్టి "కాస్త అక్కడ కూచుని చక్కెర తురుం పట్టమ్మా! నే నీ పని కొంచెం చూసుకుంటాస్తాను" అన్నది జానకమ్మ. పద్మ ముఖంలోకే నకోతుకుంగా చూస్తూ. నిమ్మళంగా ప్రశాంతంగా వున్న బడినెగారి ముఖం చూచి పద్మ ఒక్కసారి ఆశ్చర్య పోయింది. కుళ్ళూ, ద్వేషమూ ఏమాత్రం కూడా కనిపించని జానకమ్మగారి దీప మైన దయామయి వదనంలో పద్మకు బోలెడంత చోటు వున్నట్టుగా తోచింది. ఒదినెగారి అపార కారుణ్య భవంతిలో తను ఏమూలనైనా తలదాచుకోవచ్చునని వెంటనే కొంచెంగా సంతోషించింది కూడా పద్మ.

జానకమ్మ అక్కడే కూచుని తురుంపట్టమన్నా పద్మ కొబ్బరిగిన్నెలు, పళ్ళెమూ పట్టుకుని ముందు హాల్లోకి చచ్చింది. ఒదినెకు ఎదురుగా కూచుని తన పంకిలపు శరీరాన్ని చూపించాలని ఆమెకు లేదు. ఎప్పుడు ఏ సమయంలోనైనా ఒదినె తనను పరిచరించవచ్చు తనే గనక దగ్గరగాకూర్చుంటే. ఆ మాట తలుచుకునేవుటికి పద్మమీద ఏదో పరాభవం నమస్సును చంపుకోలేక! కాని వైధి పొయిలతరువాత, తనను పూర్తిగా మరచిపోతాడు. ఆఫీసు ఆరలాడు. —అయిపోగానే ఇంటికి తిరిగొస్తాడు. ఒచ్చీ రావ

## పశ్చిమ పాకిస్తాన్ ప్రధాని పదవి

### ఖుహూరు కిటబెట్టడానికి లీగ్ ప్రయత్నం?

కరాచీ, ఆగస్టు 25. — మాకి పిరోజ్‌ఖాన్ నూన్ నేడు పాకిస్తాన్ గోష్ఠంలో ఒక్కడ పదవిలో ప్రవేశించగా, "నేషనల్ ఫ్రంట్ ముఖ్య మహమ్మదీ అయూబ్ ఖుహరో నేడు ప్రధాని కాదు. కాని పాపం నేడు ఆయనను పరిచయినా దేశంలో ఎవరూ పరిగణించనంత పెద్ద పేరు సంపాదించుకున్నారు" అని అనగా, పశ్చిమ దాల సేవటివారు నవ్వు ఆగలేదు.

ఖుహరో తన పోటీ లేకుండా సిద్ధ అసెంబ్లీకి ఎన్నిక కావడానికి చేసిన కుట్రలను మాలికి పిరోజ్ ఖాన్ నూన్ ఏమర్చుటాడు పశ్చిమ పాకిస్తాన్‌లోని రాష్ట్రాలలో ముస్లింలీగ్ ఎన్నికల పద్ధతి ప్రజాస్వామిక విధానం ఎంత మాత్రమూ కాదన్నారు.

తర్వాత నూన్ డాక్టర్ ఖాన్ సాహెబ్ వంగతి ప్రస్తావించి, డాక్టర్ ఖాన్ సాహెబ్ పాకిస్తాన్‌లోని దేశీయులలో అగ్రేసరుడని, దాం పెద్దమనిషని, కాని ముస్లింలీగ్ వారు ఆయనను వ్యవహారాలనుకోవం ఏవియో గించుకుంటున్నారని అన్నాడు. పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణ తర్వాత. ఏక శాసనసభ నెలకొన్న తర్వాత "ముస్లింలీగ్ ఒప్పుకోదం లేదు. కనుక పశ్చిమ పాకిస్తాన్‌కు విన్నువలా ముఖ్యమంత్రిని చేయగలం?" అని లీగ్ వారు ప్రశ్నిస్తారని నూన్ అన్నారు.

ముస్లింలీగ్‌వారు పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రిగా డాక్టర్ ఖాన్ సాహెబ్ స్థానంలో ఖుహరోను నిర్ణయించుకున్నారని కూడా నూన్ తెలిపారు.

## ఇండోర్ కాల్పులపై విచారణ

ఇండోర్, ఆగస్టు 28—కిందటి సంవత్సరం జూలైలో ఇండోర్‌లో జరిగిన పోలీసు కాల్పుల విషయమై దర్యాప్తు చేసిన జస్టిస్ శ్రీ వాచా సుదర్శనాచార్ మంత్రి లెవరూ ఎటి అక్రమానికి పాల్పడలేదని తెలియజేసినట్టు పరిశీలకుల మంత్రి శ్రీ సీతారామ్‌రాజు నేడు పత్రా సెంట్రల్‌లో ప్రకటించారు.

## టెండరు నోటీసు

తూర్పు గోదావరిజిల్లాలోని ఎర్రవులు, నిర్మాణములు మొదలైన వాటిని ఒక ఏడాది పాటు, 1-10-1955 లగాయతు 31-9-1956 వరకు రివాణా చేయుటకు సీలు కవిన టెండరు 21 సెప్టెంబరు 1955 బుధవారం మధ్యాహ్నం 2 గంటల వరకు లిక్ నైజ చేయబడిన కంట్రాక్టర్ పద్ధనుంచి ఈ దిగువ సంతకం చేసినవారికి తీసుకోనబడును.

టెండరు ఫారములు, వరతులు జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసు, కాకినాడ నుంచి ఆఫీసు పనిచేయు దినములలో ఉదయం 11 గంటలు; సాయంకాలం 5 గంటల లోపున రు. 2-0-6 చెల్లించి పొందవచ్చును.

తెదితర వివరములు కాకినాడలోని జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసులో అడిగి తెలిసికొనవచ్చును.

(సం) వి. హనుమంతరావు,
జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరు,
కాకినాడ, 4-8-55.

## వైద్య సోదరులకు విజ్ఞప్తి

కరర్న మెంటు రజిష్టర్డ ఆయుర్వేద డిస్పెన్సరీ పోస్టుద్వారా పొందవచ్చును. వివరములకు 0-4-0 స్టాంపులు పంపవలయును.

డాక్టర్ యం. సూర్యనారాయణ,
గుర్తి ఆర్. ఎస్. (పోస్టు) అనంతపురంజిల్లా.

## నారసింహ లేహ్యము

దగ్గుతో చేరినది. పేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, మొగవాటిపి అతిమూత్రం హరించి బలమును రక్తవృద్ధిని కలిగించును. 20 తులు డబ్బీ రు. 3-4-0. పోస్టేజి అ 15. పి. సి. ఎ. అండ్ కం., "ఆయుర్వేదసమాజం" పేరిదేవి : నెలూరుజిల్లా


HEWLETT'S
MIXTURE
With or Without opium
IN 4 OZS & 10 OZS BOTTLES
80 ఏళ్లపైగా
ప్రజాదరణ పొందింది.
అజీర్ణ, కడుపు లోపలి అస్వస్థతలు, పైత్యపు లోపల నిబ్బులు వగైరా లకు నమ్మకమైనది
Sole Proprietors.
THE J. HEWLETT & SON (INDIA) LTD.
86, NYNIAPPA NAIKEN ST. MADRAS. 3.
Stocks available from ALL RELIABLE CHEMISTS.



స్థాపితము: 1920 సం॥ రం.
సమస్త సర్వవిధ వ్యాధులకు, తలపు మన్నలు - జ్వరాలు - వగైరాలకు నిజాంపు ఔషధములు. కోటాసు, పసలా ఈ చిరిత్రము.
రెడ్డి & కో, (రిజిస్టర్డు)
కోఠీ, హైదరాబాదు. సికింద్రాబాదు. గో. జిల్లా
(యూ॥) "ఇణుగు.


## పదినగారి ఔదార్యం

(4 వ పేజీ తరువాయి)

ఇంట్లో ఏ చెప్పుచప్పుళ్లతో పిల్లలు కాలం— దాగి లేచారండి. —పిల్లలు ఇంట్లో ఉండి పోయినా చెప్పడం— చదువు ఇంటికే రావాలం— పిల్లలు చెప్పడం. ఇంగ్లీ చేతులు నిలువక్కుండా పరిగెడుతూ. చెప్పిన మాటలు వినాలి తొలగా. పాపం పిల్లలు ఇప్పుడు ఇంట్లో ఉండి పిల్లలు కి చెప్పి మనుషులు ఏమంటారో? ఏమో ఏమన్నారో కాస్త మనుషులు ఏమంటారో అన్నవి ఆలోచించి కొంచెంగా అలోచిస్తాడు గా నాయనా. పిల్లలు! పిల్లలు! పిల్లలు రేపేమన్నారు అంటే! పిల్లలు! పిల్లలు! పిల్లలు! అంటే! పిల్లలు! పిల్లలు! పిల్లలు